క్లుప్తంగా

రుణమాఫీ అమలు చేయాలి

నూతనకల్ : రైతులకు రుణమాఫీ పథకాన్ని వెంటనే అమలు చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం కేసీఆర్ విఫలమయ్యారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కళ్లెం కృష్ణారెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, రాజబహదూర్‌రెడ్డి, మొగుళ్ల వెంకన్న, కేశవచారి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి లయన్స్ క్లబ్‌కు అవార్డు



హన్మకొండలో అవార్డు అందుకుంటున్న లయన్స్ క్లబ్ సభ్యులు

తిరుమలగిరి : హన్మకొండలో శుక్రవారం లయన్స్ క్లబ్‌లకు 2021–22 సంవత్సరానికిగానూ అవార్డులను ప్రదానం చేశారు. తిరుమలగిరి లయన్స్ క్లబ్‌కు పలు అవార్డులు లభించాయి. బెస్ట్ క్లబ్ అవార్డు, బెస్ట్ రూరల్ క్లబ్ బ్యానర్ అవార్డు, బెస్ట్ ట్రెజరర్ అవార్డు, బెస్ట్ సెక్రటరీ అవార్డు, బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు, బెస్ట్ చాటర్ ప్రెసిడెంట్ అవార్డులు వచ్చాయని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రం గౌడ్ తెలిపారు.

నేడు ముగ్గుల పోటీలు

అర్వపల్లి : సంక్రాంతి పండుగ సందర్భంగా తిమ్మాపురంలో వైస్ ఎంపీపీ మారిపెద్ది భవాని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ ఎంసీ చైర్మన్ బూర్గుల రాంబాబు, వార్డు సభ్యుడు దేశిడి సందీప్‌రెడ్డి తెలిపారు. అలాగే పర్సాయపల్లి గ్రామంలో కబడ్డీ, రసాకసి పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ పుప్పాల శేఖర్ చెప్పారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు

నాగారం : డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన పడిశాల లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా వైఎస్సార్‌టీపీ నాయకులు శుక్రవారం మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ నాయకులు పేరాల యాదగిరి, చింతకుంట్ల పరమేష్, దున్నపోతుల చంద్రశేఖర్, ఉపేందర్, వెంకన్న, చంద్రశేఖర్, చరణ్ పాల్గొన్నారు.

చిన్నారులకు అన్నప్రాసన



అన్నప్రాసన చేస్తున్న సూపర్‌వైజర్ అనిత

అర్వపల్లి : తిమ్మాపురంలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరభ్యాసం నిర్వహించారు. అలాగే ముగ్గుల పోటీలు జరిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత, అంగన్‌వాడీ టీచర్లు జీడి రాధ, బొడ్డు పరమేశ్వరి, అరుణ, శివరంజని, రమణ, జ్యోతి, కవిత, రేణుక, నాగమణి, మాణికి, లింగమ్మ, బూబ, ధనలక్ష్మి, విజయలక్ష్మి, యశోద, విజయ, సుజాత, సునీత, ఆయాలు పాల్గొన్నారు.

సంస్కృతికి ప్రతీక ముగ్గులు

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



సూర్యాపేట : 46వ వార్డులో ముగ్గులను పరిశీలిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట : ముగ్గుల పోటీలు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేటలోని విద్యానగర్ 46వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు ఆంగోతు బావ్ సింగ్ సంధ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు ఆయన హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో ముగ్గుల పోటీలు..

సూర్యాపేటటౌన్ : సంక్రాంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పెరుమాళ్ల యాదయ్య, వైస్ ప్రిన్సిపాల్ మద్దిమడుగు సైదులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

జయ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని జయ ఒలింపియాడ్ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. పోటీలో 200 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బి.జ్యోతి, జె.పద్మ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట : ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళకు బహుమతి అందజేస్తున్న మంత్రి



సూర్యాపేట టౌన్ : జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్



సూర్యాపేట : విద్యానగర్‌లోని గాయత్రీ నర్సింగ్ హోమ్ వద్ద భోగి మంటలు వేసుకుంటున్న పట్టణ ప్రజలు



సూర్యాపేటలోని తాళ్లగడ్డలో డీఎస్పీ ఆఫీస్ వద్ద..

కల్యాణోత్సవాలకు ఆలయం ముస్తాబు



ముస్తాబైన వేంకటేశ్వరస్వామి దేవాలయం

భానుపురి : జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీ గోదా శ్రీనివాస కల్యాణోత్సవాలకు కల్యాణ వేదిక ముస్తాబైంది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, కార్యనిర్వహణాధికారి ఏరువ శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. గత నెల రోజులుగా జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాలు గోదా శ్రీనివాస కల్యాణంతో ముగుస్తాయని అన్నారు. సుమారు వెయ్యి మంది దంపతులు కూర్చొని కల్యాణం జరిపించుకునే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ వేడుకల్లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సునీత దంపతులు పాల్గొంటారని తెలిపారు.

కేంద్ర, రాష్ట్ర విధానాలతో ఆర్థిక వ్యవస్థ అధోగతి

- పీసీసీ ప్రధాన కార్యదర్శి రమేష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పటేల్ రమేష్‌రెడ్డి

భానుపురి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ అధోగతి పాలైందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని పటేల్ రమేష్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకుడు షేక్ ఫరూక్, మాజీ కౌన్సిలర్ వల్దాసు దేవేందర్‌ల ఆధ్వర్యంలో సుమారు 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ 9ఏళ్ల పాలనలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశానికి ఏం చేసిందో చెప్పాలన్నారు. దేశవ్యాప్తంగా రాహుల్‌గాంధీ చేపట్టిన పాదయాత్రకు మద్దతుగా హాథ్‌సే హాథ్ జోడో పాదయాత్ర 3నెలల పాటు సాగుతుందన్నారు. సూర్యాపేటలో మంత్రి జగదీశ్‌రెడ్డి, అతడి అనుచరులు విచ్చలవిడిగా ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గట్టు శ్రీనివాస్, ఎండీ.షఫీఉల్లా, ముదిరెడ్డి రమణారెడ్డి, స్వామినాయుడు, గోదల రంగారెడ్డి, పచ్చిపాల వేణు, బంటు చొక్కయ్యగౌడ్, దొంతిరెడ్డి సైదిరెడ్డి, యాట ఉపేందర్‌రెడ్డి, ధర్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

చిలుకూరు : తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలంలోని పోలేనిగూడెం గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఆకర్షితులై అనేక మంది బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుపై సమీక్ష సమావేశం



తుంగతుర్తి : తూర్పుగూడెంలో మాట్లాడుతున్న మండల వైద్యాధికారి నాగు నాయక్

తుంగతుర్తి : కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి నాగునాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో కంటి వెలుగుపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ఈ నెల 18 నుంచి ప్రారంభం కానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుజ్జ పూలమ్మ, హెచ్‌ఈఓ సముద్రాల సూరి, డాక్టర్ వాసవి, సిబ్బంది సోమన్న, యాదగిరి, చారి, డీఈఓలు సంధ్యారాణి, స్రవంతి, ఏఎన్ఎంలు భారతి, జయమ్మ, శైలజ, స్వర్ణలత, ఉపేంద్ర, కార్యదర్శులు నవీన్, భీమారెడ్డి, ఉపసర్పంచ్ మహేందర్, రాఘవరెడ్డి, సునీత, ఎల్లమ్మ, సుకన్య, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

18నుంచి కంటి వెలుగు

తిరుమలగిరి : ఈ నెల 18 నుంచి గ్రామాల్లో చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత కోరారు. శుక్రవారం తొండ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని వందన, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, రామచంద్రు, ప్రణవి, స్వరూపకుమారి, రాణి, లలిత, సంధ్యారాణి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ఈ నెల 18నుంచి జరిగే కంటివెలుగు కార్యక్రమం మండలంలో జాజిరెడ్డిగూడెంనందు ప్రారంభమవుతుందని మండల సామాజిక ఆరోగ్య అధికారి ఎల్.చరణ్ చెప్పారు. శుక్రవారం జాజిరెడ్డిగూడెంలో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించి ఇందులో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సందీప్‌కుమార్, కుంభం నాగరాజు, కార్యదర్శులు నెహ్రూ, నర్సింగ లింగస్వామి, ఏఎన్ఎం సైదమ్మ, కొప్పుల సోమిరెడ్డి, విక్రమ్, అలీ, బోయపల్లి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి : మాట్లాడుతున్న ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న అధికారులు

క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ



సూర్యాపేట : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



సూర్యాపేట : డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



సూర్యాపేట : టీపీల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



దురాజ్‌పల్లి : డైరీ ఆవిష్కరిస్తున్న నాయకులు

సూర్యాపేట : కార్మికుల సంక్షేమం కోసం తాపీ మేస్త్రీ సంఘం పనిచేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో డివిజన్ తాపీ మేస్త్రీ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు గుర్రం సత్యనారాయణరెడ్డి, రెండవ వార్డు కౌన్సిలర్ గౌరయ్య, డివిజన్ తాపీ మేస్త్రీ సంఘం అధ్యక్షుడు కుర్ర నర్సయ్యయాదవ్, ఉపాధ్యక్షుడు అంజయ్య, శ్రవణ్, భిక్షం, మధు, బండ్ల రవికుమార్, పగిళ్ల నర్సయ్య, జానకి రాములు, కొండయ్య, కృష్ణ, మద్దురి కుమార్, పలువురు తాపీ మేస్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

జెడ్పీ సీఈఓ, పంచాయతీరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీని మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సురేష్, మోహన్‌రావు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

టీపీల సంఘం క్యాలెండర్..

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ల ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రాంపంగు మల్సూర్, ప్రధాన కార్యదర్శి డి. శ్రీహరి, కోశాధికారి రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, సలహాదారులు ఏకస్వామి, శేఖర్, శేఖర్‌రావు, శ్రీనివాస్, యాదమ్మ, గిరిప్రసాద్, రాంనరేష్ యాదవ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ డైరీ..

దురాజ్‌పల్లి : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న కార్మిక, కర్షక ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో పార్లమెంట్ కార్యక్రమానికి లక్షలాది మంది కార్మికులు తరలిరావాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్ పిలుపునిచ్చారు. శుక్రవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆ సంఘం 2023 డైరీని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు రాంబాబు, నాయకులు వెంకటనారాయణ, ఏకలక్ష్మి, శీలం శీను, ఎలక సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

‘ఉపాధి’లో ఫీల్డ్ అసిస్టెంట్ల కొరత

- జాజిరెడ్డిగూడెం మండలంలోని ఏడు గ్రామాల్లో ఎఫ్‌ఏల ఖాళీలు
- ఉన్న వారిపైనే అదనపు భారం
- ఇబ్బందులు పడుతున్న పంచాయతీ కార్యదర్శులు



కాసర్లపహాడ్‌లో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

అర్వపల్లి : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా ప్రతి ఒక్కరికీ పని కల్పిస్తున్నారు. వలసలను నివారించి కూలీలకు పని కల్పించడం ఈ పథకం ఉద్దేశం. అయితే ఈ పథకం క్షేత్రస్థాయిలో అమలు కావడంలో ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లది ప్రధాన పాత్ర. కాగా ఈ పథకాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేసే ఫీల్డ్ అసిస్టెంట్‌లు సరిపోను (క్షేత్రసహాయకులు) లేక కూలీలు, ఉపాధి సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఇబ్బందులు పడుతున్నారు. జాజిరెడ్డిగూడెం మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉండగా ఇందులో 10 పంచాయతీలకు మాత్రమే ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఉన్నారు. మిగిలిన 7 పంచాయతీలకు ఫీల్డ్‌అసిస్టెంట్‌ల ఖాళీలు ఉన్నాయి.

సక్రమంగా పనులు జరగక..

జాజిరెడ్డిగూడెం మండలంలో 17 గ్రామ పంచాయతీలకు గానూ 23,688 మంది కూలీలు ఉపాధి పనులకు వెళ్తున్నారు. అలాగే 9,810 ఉపాధి కార్డులున్నాయి. ఉపాధిహామీ ఫీల్డ్‌అసిస్టెంట్‌లు గ్రామాల్లో ఉపాధి పని మస్టర్ల నిర్వహణ, హరితహారం, జాబ్ కార్డుల అప్డేషన్, రిజిస్టర్ల నిర్వహణ, గ్రామాల్లో ప్రభుత్వం నిర్వహించే అభివృద్ధి పనులను పర్యవేక్షించడం, ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రతి కూలీకి ఉపాధి పని కల్పించడం తదితర పనులు చేస్తుంటారు. మండలంలోని నాణ్యతండా, సూర్యనాయక్‌తండా, బొల్లంపల్లి, రామన్నగూడెం, ఉయ్యాలవాడ, వేల్పుచర్ల, జాజిరెడ్డిగూడెం గ్రామాలకు ఫీల్డ్‌అసిస్టెంట్‌లు లేరు. దీంతో ఆయా గ్రామాల్లో ఉపాధి పనులు చేపట్టుటకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా ఫీల్డ్ అసిస్టెంట్‌లు లేని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులపై అదనపు భారం పడి వారు పని ఒత్తిడితో సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల ఖాళీలను భర్తీచేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నా..

నేను 2010 నుంచి ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నా. అయినా సీనియర్ మేట్ వేతనం రూ.7,500 మాత్రమే ఇస్తున్నారు. అర్వపల్లి నుంచి రామన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తగూడెం వరకు పనులకోసం వెళ్లిరావాలంటే 20 కి.మీ దూరం ఉంటుంది. నా బైక్ పెట్రోల్ ఖర్చులకు కూడా వేతనం చాలడం లేదు.

– ఎం.మల్లయ్య, ఎఫ్ఏ, అర్వపల్లి

ఎఫ్‌ఏను నియమించాలి

మా రామన్నగూడెం గ్రామపంచాయతీకి ఎఫ్ఏ లేడు. ఇన్‌చార్జ్ ఎఫ్ఏ విధులు నిర్వహిస్తుండటంతో కూలీలకు ఇబ్బంది అవుతుంది. ఖాళీ ఎఫ్ఏ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.

– రమావత్ పీరమ్మ, సర్పంచ్, రామన్నగూడెం

బీఆర్ఎస్ సభను జయప్రదం చేయాలి



అర్వపల్లి : మాట్లాడుతున్న సోమేష్‌గౌడ్



మద్దిరాల : మాట్లాడుతున్న ఎస్ఏ.రజాక్



తుంగతుర్తిలో మాట్లాడుతున్న సీతయ్య



నాగారంలో మాట్లాడుతున్న నాయకులు

అర్వపల్లి : ఖమ్మంలో ఈ నెల 18న జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ కోరారు. శుక్రవారం అర్వపల్లిలో మండల పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, జిల్లా నాయకుడు మన్నె లక్ష్మీనర్సయ్యయాదవ్, ఆలయ చైర్మన్ విద్యాసాగర్, బొడ్డు రామలింగయ్య, పి.యుగేందర్, వల్లపు గంగయ్య, బైరబోయిన రామలింగయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

18న ఖమ్మంలో బహిరంగ సభ..

నూతనకల్ : ఖమ్మం పట్టణంలో ఈ నెల 18న నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడు బద్దం ప్రశాంత్‌రెడ్డి కార్యకర్తలను కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ జాతీయ స్థాయిలో తన ఉనికిని చాటుకొని ప్రధాన మంత్రి కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన సంఘం నాయకులు తండు మహేష్‌గౌడ్, యాదగిరి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : ఖమ్మంలో ఈ నెల 18న నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సంక్షేమ పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలోనే ప్రథమస్థానంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, దుగ్యాల రవీందర్‌రావు, కన్న వీరన్నగౌడ్, సూరినేని నర్సింహారావు, మల్ల కళింగారెడ్డి, వడ్డాణం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : ఖమ్మంలో ఈ నెల 18న నిర్వహించే బీఆర్ఎస్ భారీ బహిరంగను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ మట్టిపెల్లి శ్రీశైలం, జిల్లా నాయకుడు గుండగాని రాములుగౌడ్, ఎంపీటీసీ సృజన పరమేష్, కటకం వెంకటేశ్వర్లు, రమేష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : ఖమ్మంలో ఈ నెల 18న జరిగే బీఆర్ఎస్ జాతీయ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని రహదారిబంగ్లాలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఖమ్మంలో జరిగే జాతీయ సభకు వివిధ రాష్ట్రాల సీఎంలు, జాతీయ నాయకులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ యారాల రాంరెడ్డి, మాజీ వైస్‌చైర్మన్ గుండగాని అంబయ్యగౌడ్, దోమల బాలమల్లు, అంజయ్య, పొదిల రమేష్, ఈదుల కిరణ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు యారాల నర్సింహారెడ్డి, కూరం వెంకన్న, మహేందర్, వేణుగోపాల్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.